# ఉగాది కవి సమ్మేళనంలో హుజూర్ అనని కవుల పై ద్వేషం చిమ్ముతున్న సభానిర్వాహకులు

**---కవులను తనవారు, కానివారు అనే బేధాలు చూపుతున్న విద్వేష పూరిత సాహిత్య సభ నిర్వహకులు..**

**---- ప్రైవేటు సాహిత్య సంస్థల యాజమాన్యానికి సభానిర్వహణ బాధ్యత ఇవ్వడం వలన నచ్చని వారిపై ద్వేషం చిమ్ముతూ వ్యంగ్యంగా మాట్లాడుతు కించపరుస్తున్నారు..**

తొలి సమయం, మహబూబాబాద్ మర్చి22:
ఉగాది కవి సమ్మేళన నిర్వాహకులుగా ఉమ్మడి వ్యక్తులను నియమించాలని జిల్లా కేంద్రంలో సాహితీవేత్తల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. సాహిత్య సంస్థలు నడిపే వ్యక్తులకు ఉగాది సందర్భంగా నిర్వహించే కవి సమ్మేళనంలో ఆశ్రిత పక్షపాతం వహిస్తూ, సభా గౌరవానికి అవమానం తెస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. సాహిత్య సంస్థలు నిర్వహించే వారికి నిర్వహణ బాధ్యతలు వప్పజెప్పడం వలన. చాలామంది కవులు కళాకారులు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది.. సాహిత్య సంస్థలు నిర్వహించేవారు ఉగాదికి ముందు వారి వ్యక్తిగత కవి సమ్మేళనాన్ని జరుపుతారు, వారి ప్రైవేటు వ్యక్తిగత సాహిత్య సభలకు సహకరించి,హుజూర్ అన్నోళ్లను ముందు వరుసలో వేదిక పైకి పిలుస్తున్నారు,వారికి ఇష్టంలేని, సహకారం చెయ్యని, వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని, జిల్లా కేంద్రంలోని కవులు మాట్లాడు కుంటున్నారు. ఉగాది వేడుక సందర్భంగా ప్రైవేట్ సాహిత్య వేదిక యాజమాన్యలకు, సభా నిర్వహణ బాధ్యత ఇవ్వడం వలన, నచ్చని వారిని వేదికపైకి చివరికి పిలుస్తూ ద్వేషభావనతో కించపరుస్తూ, జోక్స్ పేలుస్తున్నారని, కవులు కాని వారిని, కవిత్వం తెలియని వారిని, తొత్తులను వేదిక పైకి ముందు వరుసలో పిలుస్తున్నారని విమర్శలు వినఆడుతున్నాయి, తాం అంటే, తందానా అనే టోల్లంతా వేదిక పై జమ అవుతున్నారని టాక్ నడుస్తోంది, శ్రీరామ మందిరం లో ప్రతి ప్రతి ఏటా జరిగే కవి సమ్మేళనంలో సభా నిర్వహణ బాధ్యతను సాహిత్య సభలకు సంబంధించిన వ్యక్తులకు కాకుండా ఉమ్మడి వ్యక్తికి వప్ప చెప్పాలని కవులు కళాకారులు కోరుకుంటున్నారు.



# దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తితో శెట్టి బలిజ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేద్దాం

**గూడెంలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు**

తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 23:
కొత్తగూడెం మండల శెట్టిబలిజ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సిబి నగర్ లోని శెట్టిబలిజ కార్యాలయంలో సామాజిక విప్లవకారుడు, శెట్టిబలిజ సంఘ స్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కడలి లేడీబాబు, చిరంజీవి లాయర్, దంగేటి సత్యనారాయణ, సత్యనారాయణ, కూడుపూడి సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ, కోటేశ్వరరావు, అనిశెట్టి నారాయణ, వెంకట్ రమణ, మొల్లేటి రాము, కొండ రాయుడు నాగేశ్వరావు తదితర సంఘ పెద్దల మాట్లాడుతు కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన పోరాటం స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో శెట్టిబలిజ కార్పొరేషన్ ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేద్దామన్నారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పండుగ నిర్వహిస్తుంటే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శెట్టిబలిజలను మన నాయకుడిని పట్టించుకోని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కోనసీమ ప్రాంతానికి చెందిన దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మ గౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు.

**శెట్టిబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

శెట్టిబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5వేల కోట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, తెలంగాణలో శెట్టిబలిజలను తిరిగి బీసీల్లో చేర్చాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన





ఉపయోగం లేకుండా పోయిందని, రేవంత్ రెడ్డి సారద్యంలో నైనా శెట్టిబలిజలకు న్యాయం జరగాలన్నారు. పార్టీలు, పదవులు శాశ్వతం కాదని, రాబోయే రోజుల్లో నైనా మన శెట్టిబలిజ బిడ్డలకు న్యాయం జరిగేలా ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులకు పిలుపునిచ్చారు.